# హంతకులు పెళ్లాం మొగుడులకు రిమాండ్

**పాపన్నపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**
రైతు బీమా, ఇన్సూరెన్సు డబ్బుల కోసం కన్న తల్లిని తన భార్యతో కలిసి చంపిన పెళ్లాం మొగుడును శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదక్ రూరల్ సిఐ జి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సిఐ కథనం ప్రకారం...ఆగస్టు 29వ తారీఖున మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ధనమొల్ల శంకరమ్మను కన్న కొడుకు ధనమొల్ల ప్రసాత్ తన భార్య కవితతో కలిసి రైతు భీమా డబ్బులు, డ్వాక్రా గ్రూపు ఇన్సురెన్సు డబ్బుల కోసం టవల్‌తో గొంతును నులిమి హత్య చేసిన విషయం పాఠకులకు విధితమే. శంకరమ్మ మరణంపై గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు రంగంలో దిగి శవాన్ని పరిశీలించగా గొంతుపై గాట్లు ఉండటం, తమదైన శైలిలో నిందితులను విచారించడంతో డబ్బుల కొరకే హత్య చేసినట్లు భార్య భర్తలు ఒప్పుకున్నా రన్నారు. ఇద్దరిన అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించి కేసు ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజశేఖర్‌రెడ్డి వివరించారు.




# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీచేసిన డిసిహెచ్ఎస్

**జోగిపేట, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ సంగారెడ్డి శుక్రవారంనాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించటంతో పాటు అక్కడ అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అంతేకా కుండా ఆసుత్రిలో అవుట్ పేషెంట్ విభాగంలో ప్రతినిత్యం ఎంతమంది వస్తున్నారు, వారి వివరాలకు సంబంధించిన రిజిస్టర్, ఇన్‌పేషెంట్ విభాగంలో ఎంతమంది ఉన్నారు, వారికి ఎలాంటి సేవలు అందు తున్నయనే విషయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి ఆర్ఎంవో అనూష తదితరులు ఉన్నారు.


రోగులనుంచి వివరాలు తెలుసుకుంటున్న సంగారెడ్డి


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మదన్‌రెడ్డి

# నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ నాకే

## నియోజకవర్గ ప్రజలే నా బలగం: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**
తనకున్న ప్రజా బలంతోనే సీఎం కేసీఆర్ మూడవసారి నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ తనకు ఇవ్వనున్నారని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన ఫలించవని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం వీవోఏల వేతనాలను పెంచినందుకు గాను ఆ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత నర్సాపూర్ నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. నర్సాపూర్ నుండి వెల్దుర్తి వరకు, వెల్దుర్తి నుండి తూప్రాన్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేయడం జరిగిందన్నారు. పిల్లికొట్టాల్ నుండి వెల్దుర్తి వరకు రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని, ఉప్పులింగాపూర్ నుండి దర్‌పల్లి వరకు, దర్‌పల్లి నుండి అంచ్చంపేట వరకు నిధులు మంజూరయ్యాయని, హల్దీ వాగులో చెక్‌డ్యాంలను నిర్మించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ తనకు అండగా ఉన్నారని, తనకు ఎమ్మెల్యే టికెట్ కేసీఆర్ ఇస్తారనే విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పల్గొన్నారు.

# సెల్ టవర్ పరికరాల దొంగతనం కేసులో ఐదుగురి అరెస్ట్

## మూడు ఆర్ఆర్ యూనిట్లు స్వాధీనం : సీఐ జార్జ్



కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న సీఐ జార్జ్

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**
పెద్దశంకరంపేట శివారులో నూతనంగా ఇన్‌స్టాల్ చేసిన అసైన్ టవర్స్ కంపెనీకి చెందిన ఎయిర్‌టెల్ సెల్ టవర్ నుండి 4 లక్షల రూపాయల విలువ చేసే మూడు ఆర్ఆర్ యూనిట్లను దొంగిలించిన కేసులో 48 గంటల్లో ఐదుగురు దొంగలను అరెస్టు చేసినట్లు అల్లాదుర్గం సీఐ జార్జ్ తెలిపారు. శుక్రవారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పెద్దశంకరంపేటలో నూతన ఎయిర్‌టెల్ సెల్ టవర్‌ను అసైన్ టవర్స్ కంపెనీ ఇన్‌స్టాల్ చేసింది. ఇందులో టెక్నీషియన్‌లుగా పనిచేస్తున్న ఐదుగురు వ్యక్తులు ఆగస్టు 28వ తేదీ రాత్రి 1.30 గంటల సమయంలో సెల్ టవర్‌కు సంబంధించిన 4 లక్షల రూపాయల విలువ గల మూడు ఆర్ఆర్ యూనిట్లను దొంగిలించారన్నారు. ఒరిస్సాకు చెందిన చరణ్‌నాయక్, బలరాం ఫరదీదా, మనోరంజన్, ప్రదీప్ గొచ్చి, హైదరాబాద్‌కు చెందిన ఎండీ. సద్దాం హుస్సేన్‌లు అసైన్ టవర్ కంపెనీలో టెక్నీషియన్‌లగా పనిచేస్తున్నారు. డబ్బులకు ఆశపడి నూతనంగా ఇన్‌స్టాల్ చేసిన సెల్ టవర్ నుండే ఆర్ఆర్ యూనిట్లను దొంగలించారన్నారు. అసైన్ టవర్ కంపెనీకి చెందిన టెక్నీషియన్ కమ్మరి వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు. కాగా గురువారం సాయంత్రం కోలపల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తరలిస్తున్న ఆర్ఆర్ యూనిట్లను పోలీసులు గుర్తించి నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ వివరిం చారు. వారితో పాటు జైలో వాహనాన్ని కూడా సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. 48 గంటల్లోనే దొంగతనం కేసును చేధించిన ఎస్ఐ బాలరాజు, ఏఎస్ఐ సునీత, సిబ్బంది రామ్‌సింగ్, వినోద్, రాజు లను సీఐ జార్జ్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ బాలరాజు, ఏఎస్ఐ సునీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2,3వ తేదీలలో ప్రత్యేక క్యాంపులు

## అర్హులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో 1 అక్టోబర్ 2023 నాటికి 18 యేండ్లు నిండే పౌరులు ఈనెల 2,3వ తేదీలలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2,3వ తేదీలలో జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. 18 యేండ్లు నిండి ఓటరుగా నమోదు చేసుకొని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఎవరికో..?

## పోటీకి సై అంటే సై అంటున్న ఇద్దరు అభ్యర్థులు
## బిఆర్ఎస్ టికెట్ ఖరారులో తీవ్ర జాప్యం
## అయోమయంలో బిఆర్ఎస్ కార్యకర్తలు


సునీతాలక్ష్మారెడ్డి, చిలుముల మదన్‌రెడ్డిలు (ఫైల్)

**కౌడిపల్లి/నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాట్ ట్యాపిక్‌గా మారిన నర్సాపూర్ నియోజక వర్గం నుండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి అభ్యర్థిని ఖరారు చేయడంలో అధిష్టానం వహించే మొండి వైఖరి వదిలితే టికెటక్ ఏవరికో....? అని కార్యకర్తలతో తీవ్ర అలజడి మొదలైందని చెప్పవచ్చును. ఎందుకంటే బిఆర్ఎస్ అధినేత ముందుగానే తెలిపినట్లు సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు ఖరారు చేసిన, మెదక్ జిల్లాలో గల 10 నియోజక వర్గాలకు గాను 9 స్థానాలకు టికెట్లు ఖరారు చేసి, కేవలం నర్సాపూర్‌నియోజక వర్గంకు వచ్చేసరికి పార్టీ అధినేత, వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మంత్రిలు పెండింగ్‌లో పెట్టడం జరిగింది. దీంతో పార్టీ వర్గీయులలో నర్సాపూర్ నియోజక వర్గంపై చర్చించుకోవడం మొదలైంది. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఏమాత్రం అధైర్య పడ కుండా సిఎం కేసిఆర్‌పై ఆపారమైన నమ్మకంతో నర్సాపూర్ టికెట్ తనకు మాత్రమే కేటాయించి తీరుతారని ముక్త కంఠంగా కార్యకర్తలకు తెలియపర్చుతున్నారు. ఈ ఒక సారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇచ్చి తీరుతే, వార్ వన్ సైడ్‌గా భారీ మెజార్టీతో గెలిచి చూపిస్తానని పలు మీడియా ప్రతినిథుల ముందు ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇంటర్వ్యూలు ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. ఇక మాజీ మంత్రి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ తనకు కన్న తల్లి తర్వాత తల్లిలాంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మీడియాలకు ప్రత్యేక ఇంట ర్వ్యూల ద్వారా స్వయంగా తెలియపరిచిన విషయం విధితమే. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత సిఎం కేసిఆర్ వేసిన ఎత్తుగడులకు రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికి దిన దినం దిగ జారిపోవడంతో ఆమె తన సమీప బంధువు ప్రోద్భలంతో ఐటి మంత్రి కేటిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పికొని, కారు ఎక్కేసిన తొమ్మిది నెలలకే మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా క్యాబినెట్ హోదా కల్గిన పదవిని పొందారు. ఇక వచ్చే ఎన్నికల్లే ఎమ్మెల్యేగా తనకు టికెట్ ఖరారు చేయాలంటు పాచికలను కదిపినట్లు పార్టీ వర్గీయుల ద్వారా తెలిసింది. ఈ విషయం సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి సమాచారం అందిన మరుక్షణం నుండి తాను సైతం ఎమ్మెల్యేగా నిలబడుతానని ఇక పోటీలో సై అంటై సై అంటున్నారు. గత నెల 23వ తేదీన మెదక్‌లో జరిగిన సిఎం బహిరంగ సభలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పట్ల సిఎం ఏ మాత్రం స్పందించకపోవడాని నియోజక వర్గ ప్రజా ప్రతినిథులు, అభిమానులు జీర్ణించుకోలేకనే ఆ మరుసటి రోజు అనగా 24వ తేదీన ఆరోగ్య మంత్రి హరీష్‌రావు ఇంటి ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేసితే, హరీష్ రావు ఏమాత్రం చల్లించకుండా ఈ విషయాన్ని సిఎం కేసిఆర్ దృష్టికి తీసు కెళ్ళతానని మాత్రం హామి ఇచ్చారు. ఆ తర్వాత మదన్‌రెడ్డికి టికెట్ ఖరారు విషయంలో అధిష్టానం స్పష్టత ఇవ్వడం లేదని సహనం చచ్చిన అభిమానులు, ప్రజా ప్రతినిథులు ఆందోళన కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టుతున్నారు. గత బుధవారం నాడు శివ్వంపేట మండలం నుండి మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు పాద యాత్ర చేశారు. రోజురోజుకు కొత్తరకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గులాబి బాస్, సిఎం కేసిఆర్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకురావటానికి నియోజక వర్గంలోని ఆరు మండలాల నుండి అభిమానులు, ప్రజా ప్రతినిథులు, ముఖ్య నాయకులు కసరత్తులు చేస్తున్నారని విశ్వనీయ సమాచారం. ఇక మహిళా కమిషన్ చైర్ పర్స న్, మాజీ మంత్రి వాకిటా సునీతారెడ్డికే పార్టీ తీర్థం పుచ్చుకున్న నాడే నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్‌కు తనకే ఇస్తానని బాస్ హామీ ఇచ్చారని ధీమగా ఉంది. సునీతారెడ్డికే ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేయాలని ఆమె సమీప బంధువులు, ఓ బడా ఫార్మా కంపెనీ అధినేత ఏకంగా సిఎం కేసిఆర్ కుటుంబీకులకు ఇటీవల కొంత కాలం కిందటనే అత్యంత సన్నిహితుడైనందున సునీతారెడ్డికి టికెట్ ఖరారు చేస్తే ఎన్నికల ఖర్చులతనే పెట్టుకోగల్గుతానని ఒత్తిడి తీసుకువస్తు, పాచికలను ముందుకు కదుపుతున్నాడని పార్టీ వర్గీయుల ద్వారా తెలిసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టికెట్ ఖరారు చేయకుండా, మహిళ కమిషన్ చైర్మెన్ సునీతా రెడ్డికి ఖరారు చేస్తే ఆమె గెలుపు కోసం తాము ఏమాత్రం పని చేయలేమంటు ముఖ్య నాయకులు, మదన్ రెడ్డి వర్గీయులు ముక్తకంఠంగా స్పష్టం చేశారు. బిఆర్ఎస్ బిగ్ బాస్ నర్సాపూర్ టికెట్ విషయంలో తీవ్ర జ్యాపంతో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పలు సంక్షేమ సమావేశాలలో ఏలాంటి హామిలు ఇవ్వలేక, కొన్ని సందర్భాలలో మౌనంగా ఉండాల్సి రావడంతో పార్టీ పటిష్టత కుంటుపడి, కార్యకర్తలు నిరుత్సాహంకు లొనైతున్నారు. ఇప్పటికే ఎంపికైన దళిత బంధు, గృహలక్ష్మి లబ్దిదారులకు మేలు జరుగుతుందా? లేదా? అనే సంశయంలో పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంను రెండు పర్యాయాలు పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో నర్సాపూర్ అభ్యర్థిగా మదన్‌రెడ్డిని ఖరారు చేయకపోతే బిఆర్ఎస్ నర్సాపూర స్థానం కోల్పోడం ఖాయమని పలువురు మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఖరారు జ్యాపంను ఆసరా చేసుకున్న ఇతర జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి తమ తమ ప్రయత్నాలతో బిఆర్ఎస్ మండల స్థాయి నాయకులకు, కార్యకర్తలకు ఏరా వేసి తమతమ పార్టీలో చేర్పించుకోవడంతో పార్టీల పట్టిష్టతతోపాటు రాబోయే ఎన్నికల్లో గెలుపుపొందడానికి విశ్వ ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు పుకారులు పుట్టుకొస్తున్నాయి. ఇదే విధంగా బిఆర్ఎస్ మరికొన్నిరోజులు అభ్యర్థి ఖరారు విషయంలో దాటవేసే ప్రయత్నాలు చేస్తే, తప్పకుండా బిఆర్ఎస్ సామాన్య కార్యకర్తలు బిజేపి, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు లేకపోలేవు సుమ. ఏది ఏమైనా బిఆర్ఎస్ అధిష్టానం నర్సాపూర్ నియోజక వర్గం నుండి టికెట్ ఏవరికి ఇస్తారో వేచి చూడాల్సిందే.

# మతిభ్రమించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్ పార్టీకి క్లారిటి లేదు...క్యాడర్ లేదు
## బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కర్రె రమేష్

**రామాయంపేట,సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు కర్రె రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని డిక్లరేషన్ చేస్తుందని, ఈ డిక్లరేషన్ కేవలం ఓట్ల కోసమే అని స్పష్టం అవుతుందని అన్నారు. డిల్లి నుండి వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తెలంగాణపై అవగాహన లేని రేవంత్‌రెడ్డి తెలంగాణలో మరోసారి దళిత ప్రజలను మోసం చేయడానికి, ప్రజలను మభ్యపెట్టడానికి చేసిన డిక్లరేషన్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర రాజనర్సింహా ఒక దళిత బిడ్డకు సిడబ్ల్యూసీలో చోటు దక్కితే కనీసం సన్మానం చేయలేదన్నారు. అదే విధంగా కనీసం బట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తే క్రెడిట్ కూడ ఇవ్వలేదన్నారు. ఇదే దళితులను మోసం చేయడానికి ఋజువని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ రాజకీయ మోసం అని అన్నారు. దళిత బందును ఎన్నో సార్లు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో భూ స్థాపితం కావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు,విద్యార్థులు ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో మూడోసారి కూడ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్,పర్శరాములు,బాబు,కృష్ణ,భూపాల్, లింగం తదితరులున్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు


కేంద్రం తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

# కేంద్రం వ్యతిరేక విధానాలపై పోరాడుతాం

## -సిపిఐ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**కొండాపూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నిత్యావసర ధరలను పెంచుతూ, పేదల సంక్షేమాన్ని మరిచిన, పెత్తందార్లకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలపై పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పేర్కొన్నారు. సెప్టెంబరు 1వ తారీఖు నుంచి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మునిదేవుని పల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ 5 రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను 2వందలు తగ్గించడం ఎన్నికల స్టంట్ అని దుయ్యబట్టారు. దేశంలోని నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం వేచి చూడటం తప్పడం లేదని విచారం వ్యక్తం చేశారు. కుల, మత బేధాలతో దేశం అట్టుడుకుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయిందని మండిపడ్డారు. 2014 నిత్యావసర వస్తువుల ధరలతో పోల్చితే నేడు 50 శాతం నుంచి 200 శాతం వరకు పెరిగాయని, కూరగాయల ధరలు 37శాతం పెరిగినట్లు మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బి యాదవరెడ్డి, మండల కార్యదర్శి కె రాజయ్య, నాయకులు గోపాల్, నర్సింలు, శ్రీనివాస్, కమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

## ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉందని, కావున జాతీయ లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పలిపించి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు.ఈ రాజీ కేసులు మెదక్ పట్టణంలోని 8వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు ఆవర ణలో ఈ నెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని అన్నారు.

# స్టేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక

**మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి గర్నేపల్లి శ్రీహర్ష ఇటీవల స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ ఎంపిక కొరకు నిర్వహించిన క్రీడా పోటీలలో సిద్దిపేట జిల్లా నుండి పాల్గొని రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో అడ్మిషన్ పొందాడు. ఈ సందర్భంగా అంగడికిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, చిన్నికృష్ణ, తోటి విద్యార్థులు అభినందించారు.

# నేడు కొల్లూర్ డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో పండగ

## ఇళ్లను పంపిణీ చేయనున్న మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్


డబుల్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి పేదలకు అందించేందుకు కార్యక్రమం శనివారం నియోకవర్గంలోని కొల్లూర్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు , పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి లబ్దిదారులకు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. శుక్రవారం డబుల్ ఇండ్ల పంపిణి చేసే కొల్లూర్ 1 గృహ సముదాయంలో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3500 మంది లబ్దిదారులకు రాండమైజేసన్ పద్దతిలో ఇండ్లను కేటాయించి, ఇంటి పత్రాలను అందచేయనున్నట్లు పేర్కొన్నారు. కర్దనూర్-2 ప్రాజెక్టులో 5వందల మందికి సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పి మహేందర్‌రెడ్డి ఇండ్లను కేటాయించనున్నట్లు వివరించారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పట్లపై అధికారులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

# నడుస్తూ చెత్త ఏరివేత నిరంతర ప్రక్రియ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం నిరంతర ప్రక్రియని పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు సిద్దిపేట మున్సిపల్ పరిధిలో గత కొద్ది రోజుల నుంచి కొనసాగుతున్న నడుస్తూ చెత్త ఏరివేత రెండో దశ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని 30 వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు లోని మురికి కాల్వల్లో, రోడ్లకు ఇరువైపుల, ఖాళీ స్థలాలలో పడేసిన ప్లాస్టిక్ సామాగ్రి, చెత్త చెదారిన్ని ఏరివేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అరుబయట చెత్తలేని పట్టణంగా తీర్చిదిద్దడమే మున్సిపల్ పాలకవర్గం లక్ష్యమన్నారు. మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు మున్సిపాలిటీలో చేపట్టిన నడుస్తూ చెత్త ఏరివేత మొదట దశ పూర్తి చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో నిరంతరం నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చెత్త ఏరివేయడంతో పాటు చెత్తను మురికి కాల్వల్లో, రోడ్లపై, ఖాళీ స్థలాల్లో పడేయొద్దని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఇతర మున్సిపాలిటీలకు అదర్శంగా నిలుస్తుందన్నారు. తడి, పొడి, హాని కరమైన చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అరోగ్యవంతమైన జీవితం గడుపుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమీషనర్ ఏ.సంపత్‌కుమార్, కౌన్సిలర్లు నాయిని చంద్రం, నాయకం లక్ష్మణ్, సాయన్నగారి సుందర్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఆర్ఎస్ శ్రేణులు గూడాల శ్రీకాంత్‌గౌడ్, కాటం రఘురామ్, వంగ తిరుమల్‌రెడ్డి, సాకి అనంద్, వజీర్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ పాలక వర్గం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ గ్రేసిబాయికి ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాక్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఆర్సీ కమిటీని వేయాలని, మోడల్ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టి పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాక్టో నాయకులు రామచంద్రాచారి, బి.శ్రీనివాస్, విజయ్‌కుమార్, విఠల్‌నాయక్, రామకృష్ణాగౌడ్, ఆనంద్, ఎన్. శ్రీనివాస్, సంగమేశ్వర్, సంతోష్, జనార్ధన్, అశోక్‌రెడ్డి, సుధీర్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



రాష్ట్ర వ్యాప్త ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**కొల్చారం, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:** యుఎస్‌పిఇసి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త ధర్నాలో మెదక్ జిల్లా నుండి 50 మంది టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని మెదక్ జిల్లా అధ్యక్షులు వి.సంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ కమిషన్‌ను నియమించి, ఐఆర్ జూలై 1వ తేదీ నుండి ప్రకటించి అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, రూ. 398 స్పెషల్‌టీచర్‌గా పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. పీఈటీలు, పండితుల అప్‌గ్రేడేషన్‌చేసి వారికి వెంటనే పదోన్నతులు కల్పించాలని, ప్రతి పాఠశాలలో మన ఊరు మన బడి కింద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి. కొండల్‌రెడ్డి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయ ఎడిటర్‌ఎ. శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ముద్దుల సత్యనారాయణ, హీరాలాల్, వి. పద్మ, బి. యాదగిరి, ఎం. గోపాల్, ఎండి. నజీరుద్దీన్, బాలపోచయ్య, నరసింగం, వివిధ మండలాల బాధ్యులు సురేందర్, నాగరాజు, ప్రవీణ్, నర్సింలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అమృత స్థూపం నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలి



ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మట్టి నా దేశం కార్యక్రమంలో సందర్భంగా మట్టిని సేకరించి రాష్ట్ర బీజేపీ కార్యాలయం నుండి ఢిల్లీలో పవిత్ర అమృత స్థూపాన్ని నిర్మించేందుకు తరలిస్తామన్నారు. ఇంటింటికి తిరిగా ఈ సందర్భంగా మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గడ్డం సుధాకర్, నాయకులు దమ్ము సాయిలు, శ్రావణ్‌కుమార్, భూమేష్, సంగమేశ్వర్, కృష్ణ, నరేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్‌లో కాంగ్రెస్‌దే విజయం

**శివ్వంపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్‌గౌడ్ శుక్రవారం అన్నారు. కేసీఆర్ నర్సాపూర్ నుండి పోటీ చేసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి విజయం ఖాయమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి బీఫారం ఇచ్చినా వారి గెలుపుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.5 లక్ష ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ. 500 గ్యాస్ సిలిండర్, రూ. 4 వేల పెన్షన్ అందజేస్తామన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కమలయ్యగారి సత్యనారాయణ, నవాబుపేట అశోక్, కొంతాన్‌పల్లి రాములు, భానూరి నారాగౌడ్, మంతూరి రమేష్, తిమ్మాపూర్ మాజీ సర్పంచి శంకర్, తిరుపతి రాథోడ్, చంది వెంకటేష్, లంబాడి పాండు, ఎరుకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి : డిఇవో



మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యను బోధించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని ఆదర్శపాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. చదువుతో పాటు వ్యాయామాలు చేయాలని, క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కలను వెలికి తీసి, వారు రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రిన్సిపల్ శ్రీదేవి,ఉపాధ్యాయులు ఉన్నారు.

## కొల్చారం డిప్యూటీ తహసీల్దార్‌గా నాగవర్ధన్

**కొల్చారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**
కొల్చారం మండల నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా నాగవర్ధన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన కిషోర్ మెదక్ తహశీల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తహశీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. వెల్దుర్తిలో ఇంచార్జి తహశీల్దార్‌గా పనిచేసిన నాగవర్ధన్ కొల్చారంకు బదిలీపై వచ్చారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియాకు జాయినింగ్ ఆర్డర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రాజు, జూనియర్ అసిస్టెంట్లు అమరేశ్వరి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**
మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలోని కుడిచెరువు, రాంరెడ్డి చెరువుల్లో ఉచిత చేపపిల్లలను వదిలారు. జిల్లా మత్స్యశాఖ ఏడీ రజినితో కలిసి చేపపిల్లలను చెరువుల్లో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రభుత్వం కుల వృత్తుల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు చూడాలని ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు.మత్స్యకారులు, గంగపుత్రులు వాటిని పెంచి విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేయడం కోసం ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అందుకు ప్రభుత్వమే ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మత్స్యశాఖ ఏడీ రజిని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తం 1,617 చెరువులు ఉన్నాయని, అందులో మెదక్ నియోజకవర్గంలోని కొంటూరు చెరువులో ఇటీవల 1 లక్ష 86 వేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. వెల్దుర్తిలోని కుడి చెరువులో 3 లక్షల 70 వేలు, దేవతల చెరువులో 3 లక్షల 70 వేలు, రాంరెడ్డి చెరువులో 1 లక్ష 15 వేల చేపపిల్లలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి వదలడం జరిగిందన్నారు. కట్ల, మృగాల, రవు రకాల చేపపిల్లలను చెరువుల్లో వదలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, కొడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలు సుధాకర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, సర్పంచి ఆముద భాగ్యమ్మ ఆంజనేయులు, డీసీసీబీ డైరెక్టర్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోదండ కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రమేష్, సుధాకర్‌రెడ్డి, ఆర్ఐ జయభారత్ రెడ్డి, ఈవో బలరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ ద్వారా కొనుగోలు చేసిన ప్లాట్స్‌ను క్రమబద్ధీకరణ చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్

**నర్సాపూర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నోటరీ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములు, ప్లాట్స్‌లను క్రమ బద్ధీకరణ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. నోటరీ ద్వారా కొనుగోలు చేసిన 125 చదరపు గజాలలోపు ప్లాట్లకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదన్నారు. అయితే 125 చదరపు గజాల నుండి 3000 చదరపు గజముల వరకు మార్కెట్ విలువ ప్రకారం స్టాంప్ డ్యూటీ చెల్లించి అట్టి ఆస్తులను క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ మీ సేవా కేంద్రాల ద్వార దరకాస్తు చేసుకోవాలని మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ సూచించారు.

## మదన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు



హజ్రత్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**నర్సాపూర్, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** నర్సాపూర్ టికెట్టు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కే ఇవ్వాలంటూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని పీర్ల గుట్టపైగల హజ్రత్ షాంబుల్‌సాహెబ్ బాబాదర్గాలో నర్సాపూర్ ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిమి సంవత్సరాల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హబీబ్‌ఖాన్, మైనార్టీ సోదరులు, నాయకులు ఇక్బాల్ జాఫర్, హైదర్‌బేగ్, ఇబ్రాహీం, లాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సతీష్ కుమార్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలని తపస్ జిల్లా బాధ్యులు సతీష్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో పాత పెన్షన్ విధానం లేకపోవడంవల్ల ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా బాధ్యులు సాయి చందర్,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి,మహేష్, మండల బాధ్యులు రాజు,నరేష్,గోపాల్, రమేష్‌లు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను గుర్తించకపోవడం బాధాకరం

**మర్కుక్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్‌లను రాజకీయ పార్టీలు గుర్తించకపోవడం బాధాకరమని ముదిరాజ్ సంఘం నాయకులు గుర్రాల సురేష్, సాయిలు, స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చేబర్తిలో శుక్రవారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుర్రాల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ముదిరాజ్‌లను రాజకీయంగా, బిసిబంధులో చోటుకల్పించకపోవడం బాధాకరమన్నారు. ముదిరాజ్‌లను గుర్తించలేని రాజకీయ పార్టీ గెలిచే అవకాశం లేదని, రాబోయే రోజుల్లో మా సత్తా చాటుతామన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్, కాంగ్రెస్ ఇతర పార్టీలు ముదిరాజ్ జాతిని గుర్తించి ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో ముదిరాజ్‌లమంతా సంఘటితంగా ముందుకు సాగుతూ పార్టీలకు గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు కొడకండ్ల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు తోట సాయిలు, వార్డు సభ్యులు, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చేబర్తిలో నిరసన తెలుపుతున్న ముదిరాజ్ నేతలు



మాట్లాడుతున్న బండారు మహేష్

## గజ్వేల్‌లో అభివృద్ధి పైన పటారం లోన లొటారం

### బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కో-కన్వీనర్ బండారు మహేష్

**గజ్వేల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** గజ్వేల్ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే గజ్వేల్ అని సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారని, కానీ గజ్వేల్‌లో అభివృద్ధి పైన పటారం లోన లొటారంలా ఉందని బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కో-కన్వీనర్ బండారు మహేస్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గజ్వేల్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రోడ్లు, భవనాలు నిర్మిస్తే అభివృద్ధి జరిగినట్లేనా అని ప్రశ్నించారు. ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వలేదని, మల్లన్నసాగర్ బాధితులకు న్యాయం జరగలేదని, అలాగే ఏ ఒక్కరికీ ఉద్యోగం కల్పించలేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిస్థితి, ఇక్కడ ప్రజల సమస్యలను తెలుసుకున్న కామారెడ్డి ఇన్‌ఛార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సిఎం కెసిఆర్ చేస్తున్న మోసాలను కామారెడ్డి ప్రజలకు తెలిపే ప్రయత్నం చేయగా సిఎం కెసిఆర్ భయంతో పోలీస్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకొని అర్ధరాత్రి కామారెడ్డి బిజెపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి ప్రజలను గజ్వేల్‌కు రాకుండా ఆపినంత మాత్రాన ప్రజలకు తెలియాల్సిన వాస్తవాలు తెలియ కుండా పోవన్నారు. అవసరమైతే కెసిఆర్ బండారం బయటపెట్టడానికి గజ్వేల్ ప్రజలతో కలిసి మేమే ఛలో కామారెడ్డి కార్యక్రమాన్ని చేపట్టి కెసిఆర్ మోసాలను బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్, నాయకులు తిరుపతిరెడ్డి, ఆనందసాయిగౌడ్, నవీన్, ఢిల్లీ రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలుచేయాలి

### -పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ



నిరసన తెలుపుతున్న పిఆర్‌టియు నేతలు

**గజ్వేల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** అందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేలాదిమంది ఉద్యోగులను రెగ్యులర్ చేసిన సిఎం కెసిఆర్ సిపిఎస్ పథకాన్ని రద్దుచేసి రెండు లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగులు నింపాలని పిఆర్‌టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ, గజ్వేల్ మండల అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి కోరారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం తోపాటు మధ్యాహ్నభోజన సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ పథకం వెట్టిచాకిరి విధానమని, 30 ఏళ్లు పని చేసి పదవీ విరమణ తర్వాత పెన్షన్ భద్రత లేకుండా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.రామకృష్ణారెడ్డి, హన్మంతరెడ్డి, వర్గల్ మండల అధ్యక్షుడు ఎం.భాస్కర్‌రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు వెంకటనర్సింహ్మారెడ్డి, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, రాధిక, సంధ్య, రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్, షాబొద్దీన్, వెంకటేష్‌గౌడ్, మధునాల శ్రీనివాస్, భూపతిరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -తహసీల్దార్ మహమ్మద్ గఫార్‌మియా

**కొల్చారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా నేడు, రేపు 21 గ్రామపంచాయితీల్లోని పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు బీఎల్‌వోలకు ఫ్లెక్సీలతో పాటు ఫామ్-6, ఫామ్-8 లను ఆయా గ్రామాలకు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పులు, పేరు లేకపోతే ఫామ్-6, ఫామ్-8లను ఫిలప్‌చేసి బీఎల్‌వోలకు అందజేయాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, కంప్యూటర్ రాజు, రెవెన్యూ సిబ్బంది సాయిలు, అమరేశ్వరి తదితరులు ఉన్నారు.

# దౌర్జన్యానికి పాల్పడిన అటవీ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి

### లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్



మాట్లాడుతున్న గోపాల్‌నాయక్

**కొల్చారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**
దౌర్జన్యానికి పాల్పడిన అటవీశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వసురాంతండాలో సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ గుంట భూమిలేని రోజువారి కూలీ చేసి జీవనం గడుపుతున్న నిరుపేద గిరిజన కుటుంబం గుడిసె వేసుకొని జీవిస్తుంటే అటవీ శాఖ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా గుడిసెకు నిప్పు అంటించారన్నారు. వారు కూలీ చేసి సంపాదించి గుడిసెలో దాచుకున్న 3 తులాల బంగారం, 40 తులాల వెండి, వారి నిత్యావసర సరుకులు అన్ని కాలిపోవడం జరిగిందన్నారు.దౌర్జన్యానికి పాల్పడిన సంబంధిత అటవీ శాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. బాధిత కుటుంబానికి మూడెకరాల భూమి, కాలిపోయిన వస్తువులు, ఇంటిని నిర్మించి ఇవ్వాలని, జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే గిరిజనులందరు ఏకమై జిల్లా డీఎఫ్‌వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌నాయక్, బాబా నాయక్, ప్రేమ్‌సింగ్, తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న గాలి అనిల్‌కుమార్

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 70 వేలు విరాళం

**వెల్దుర్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అందుగులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్ రూ. 70 వేల విరాళాన్ని గ్రామస్తులకు అందించారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అందుగుపల్లి గ్రామానికి చెందిన మల్లేశంతో పాటు పలువురు గాలి అనిల్ కుమార్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా అందుగులపల్లిలో నూతనంగా హనుమాన్ దేవాలయం నిర్మిస్తున్నామని, నిర్మాణానికి సహకరించాలని కోరగా వెంటనే గాలి అనిల్ కుమార్ 70 వేల రూపాయల విరాళం అందించడం జరిగిందని మహేష్‌రెడ్డి తెలిపారు.

## మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మంత్రి హరీష్‌రావును నివాసంలో శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అమీన్‌పూర్ మున్సిపాలిటీకి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరు చేసినందుకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రగతి పథంలో పయనిస్తూ శరవేగంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.

## జై గణేష్ భక్తి సమితి మెదక్ జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా శ్రీకాంత్

**కొల్చారం, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన బైకరి శ్రీకాంత్‌ను జై గణేష్ భక్తి సమితి మెదక్ జిల్లా ఎక్స్‌క్యూటీవ్ మెంబర్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జైన్ కుమార్ చారి, రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌కుమార్‌లు శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జై గణేష భక్తి మెదక్ జిల్లా ఎక్స్‌క్యూటీవ్ మెంబర్‌గా నియమించినందుకు నరేష్ చారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరుగా నమోదు చేయించండి



రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని తహసీల్దార్ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేడు,రేపు గ్రామాలలో నిర్వహించే ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు సహకరించి ఓటర్లను కేంద్రాల వద్దకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రైతు బంధు మండల కన్వీనర్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ,బిజెపి పార్టీ మండలాధ్యక్షుడు పోగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్ల నిర్మాణానికి కోటీ 25 లక్షల నిధులు మంజూరు



బిటి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**హవేలీఘనపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మెదక్ నియోజకవర్గంలో గాజిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని గాజిరెడ్డిపల్లి తండా నుండి నాగిరెడ్డి చెరువుకట్ల వరకు బిటి రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయలు మంజూరు చేయించిన మెదక్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అని సర్పంచ్ సాప భాగ్యలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తండా నాయకులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్దుల్వాయిలో 'మేరీ మాటి మేరా దేశ్'



మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**హవేలీఘనపూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండలపరిధిలోని మద్దుల్వాయి గ్రామంలో శుక్రవారం మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం జరిగింది. ముత్తాయికోట గ్రామంలో పెద్దమ్మగుడిలో కలశపూజ చేసి మద్దుల్వాయి గ్రామంలో ఢిల్లీలో నిర్మించే అమరవీరుల స్థూపానికై ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, మెదక్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కదేవి మధుసూదన్, నాయకులు నాయకవాడి బిక్షపతి, మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు సిద్దిరాంలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సాయిలు, బూత్ అధ్యక్షులు సత్యం, స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాట శ్రీనివాస్‌గౌడ్‌కు రాఖీ కట్టిన కౌన్సిలర్ లావణ్య

**అమీన్‌పూర్, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** రాఖీ పండుగ పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌కు 13వ వార్డు కౌన్సిలర్ లావణ్యశశిధర్‌రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ సునీత కాట శ్రీనివాస్‌గౌడ్‌కు ఇంటికివెళ్లి రాఖీ కట్టి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగబంధానికి ప్రతీకగా నిలిచేదే రాఖీ పండుగ అని తెలిపారు.

## మెదక్ పట్టణంలో 'మేరీ మాటీ మేరా దేశ్'

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో శుక్రవారం మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా కోదండ రామాలయంలో కలశ పూజ చేసి ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి ఢిల్లీలో నిర్మించే అమరవీరుల స్థూపానికై ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరించడం జరిగింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు నాయిని ప్రసాద్, లోకేష్, అవుసుల రమేష్, పిట్టల సంజీవులు, కాశీనాథ్, వీణ, సతీష్, శివ, సుంకోజి రాజు, రాహుల్, సన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరిస్తున్న దృశ్యం


రోడ్డుపై మౌన ప్రదర్శన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## మదన్‌రెడ్డికే మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

**హత్నూర సెపెంబరు 1,ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ టికెట్ ప్రస్తుత శాసనసభ్యులు చిలుముల మదన్‌రెడ్డికే ఇవ్వాలంటూ శుక్రవారం మండల కేంద్రమైన హత్నూరలో హత్నూర మండల బిఆర్ఎస్ నాయకులు మౌనప్రదర్శన నిర్వహించారు. మత్నూర మండలంలోని వివిద గ్రామాలకు చెందిన నాయకులు,కార్యాకర్తలు నోటికి గుడ్డలు కట్టుకొని బస్టాండ్ రోడ్డుపై కూర్చొని మౌన ప్రదర్శన చేశారు.ఇదే సమయంలో హత్నూర గ్రామపంచాయతీ ఆవరణలో గల వాటర్ ట్యాంక్‌పైకి కొందరు బిఆర్ఎస్ నాయకులు ఎక్కి మదన్‌రెడ్డికి నర్సాపూర్ బిఆర్ఎస్ టికెట్ ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే మదన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని, నియోజకవర్గం ప్రజలు మదన్‌రెడ్డి నాయకత్వానికే మొగ్గుచూపుతున్నారని వారు స్పష్టంచేశారు.మదన్‌రెడ్డికే విజయవకాశాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కిషోర్,నాయకులు గౌస్, రాజు, కృష్ణగౌడ్, రాజీవ్, ఆసీఫ్, శంకర్,పెంటాగౌడ్ పాల్గోన్నారు.

## హత్నూరలో ప్రహారి పనులు ప్రారంభం


ప్రహారిగోడ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

**హత్నూర సెపెంబరు 1,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హత్నూరలోని మైనార్టీల స్మశాన వాటిక ప్రహరిగోడ నిర్మాణం పనులను శుక్రవారం సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ప్రహరిగోడ నిర్మాణానికి ఈమద్యనే స్థానిక శాసనసభ్యులు మదన్‌రెడ్డి ప్రత్యేక చోరవతో 36లక్షలు మంజూరయ్యాయి. వీటి పనులను ప్రారంభించారు.ఈకార్యాక్రమంలో సర్పంచ్ వీరస్వామీగౌడ్,ఉపసర్పంచ్ సత్యవతిపెంటేష్, మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య, మస్జీద్ కమీటి అధ్యక్షులు నవాబ్, ఉపాధ్యక్షులు శారుల్లా,మాజీ జడ్పీటిసి ఆశయ్య,వార్డుసభ్యులు ఖధీర్,ఆసీఫ్,ముఫ్తీ అబ్దుల్‌బారీ,మైనార్టీ నాయకులు జహిరోద్దిన్, ఇస్మాయిల్,అఫ్జల్,గౌస్‌బాయ్, వాజిద్, నసీర్‌బాయ్, గౌస్, తౌఫిక్,ఆరీఫ్,అహ్మద్‌బాయ్,జి.అంజేయులు పాల్గోన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మేరా మాటి, మేరా దేశ్


మేరా మాటి, మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**హత్నూర సెపెంబరు 1,ప్రభాతవార్త:** హత్నూర మండలం నవాబుపేట గ్రామంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో మేరా మాటి, మేరా దేశ్ కార్యక్రమాన్ని చేపట్టారు. సంగారెడ్డిజిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఢీల్లీలో నిర్మించే అమృత్ వాటిక నిర్మాణానికి గ్రామాల వారిగా మేర మాటి, మేరదేశ్ కార్యక్రమంలో గ్రామాల నుండి మట్టిని సేకరించి పంపడం జరుగుతుందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులను గుర్తు చేసుకోవడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ఈసందర్బంగా ఈ కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షులు నాగప్రభుగౌడ్,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు బిట్ట మహేష్, బిజెపి నాయకులు నిఖిల్‌గౌడ్, నవీన్, చంద్రగౌడ్, సతీష్, మల్లేశంపోయగౌడ్, కుమార్,జక్కుల పాండు,వెంకటపురం మల్లేశం, బడంపేట మల్లేశం,వెంకటపురం శ్రీశైలం, బడంపేట బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలను పంపిణీ చేసిన సర్పంచ్


గొర్రెలను పంపిణీ చేస్తున్న చౌటకూరు సర్పంచ్

**చౌటకూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో శుక్రవారం గొర్రె కాపరులకు గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య గొర్రెల యూనిట్లను ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచనల మేరకు పంపిణి చేశారు. గొర్రెలను కాసుకుని ఆర్థికంగా స్థిరపడాలని సర్పంచ్ లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు కోలుకూరి రవి, దూడలింగమయ్య రాములు, పెంటయ్య, దశరథ్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, నాయకులు జాఫర్, దేవయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభు లింగం గౌడ్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు : తహసిల్దార్

**సదాశివపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఈ నెల 2, 3వ తారీఖులలో ప్రతి పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని, అర్హులైన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.

## జోగిపేటకు పంచాయతీరాజ్ క్వాలిటి కంట్రోల్ సెల్

**జోగిపేట, సెప్టెంబర్1,ప్రభాతవార్త:** జోగిపేటకు పంచాయితీరాజ్ క్వాలిటీ కంట్రోల్ సెల్ మంజూరైందని జోగిపేట పంచాయితీరాజ్ ఇఇ అంజయ్య తెలిపారు. ఈ మేరకు ఆ కార్యాలయం ఏర్పాటుకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న పాత హౌసింగ్ భవనాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. అంతేకాకుండా పుల్కల్, మునిపల్లి మండలాల తోకూడిన పిఆర్ సబ్‌డివిజన్ కూడా మంజూరైందని, దీనిని కూడా ఇదే భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి పిఆర్ డిప్యూటి ఇఇ కుర్మయ్య, ఏఇలు ఉన్నారు.


పాత హౌసింగ్ భవనాన్ని పరిశీలిస్తున్న పిఆర్ ఇఇ అంజయ్య


కొత్తపల్లిలో మట్టిని సేకరిస్తున్న బిజెపి నాయకులు

## స్మృతి వనం కోసం పడికెడు మట్టి బియ్యం సేకరణ

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం పరిణిత

**పాపన్నపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఢిల్లీలో భారత అమర జవాన్ల స్మృతి వనం నిర్మాణానికి భారత దేశంలోని ప్రతి ఇంటి నుంచి పిడికెడు మట్టి, పిడికెడు బియ్యంను సేకరిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం పరిణిత, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణలు పేర్కొన్నారు. శుక్రవారం పరిణిత, సత్యనారాయణల ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మండల శాఖ అధ్యక్షులు సంతోష్‌చారి పేర్కొన్నారు. ఈ సందర్బంగా సంతోష్‌చారి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఈ నెల 17వ తారీఖు వరకు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, గౌస్, వెంకట్ లక్ష్మణ్‌రావు, లింగం, దుర్గయ్య, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

**పాపన్నపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని మండల టి పిఆర్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు మాధవరెడ్డి, రాజులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్‌బాబుకు వితని పత్రం అందచేశారు. ఈ సందర్బంగా మాధవరెడ్డి, రాజులు మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్తును కాలరాసే సిపిఎస్ విధానాన్ని విద్రోహ దినంగా పాటిస్తున్నామన్నారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించి ఉద్యోగుల భవిష్యత్తుకు బాట వేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంతోష్‌కుమార్, చంద్రమోహన్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్, మల్లారెడ్డి, గణేష్, ఫసియోద్దిన్, జయవర్ధన్, సందీప్ పాల్గొన్నారు.

## మట్టిని సేకరణను ప్రారంభించిన ఢిల్లీ వసంత్


మట్టి మనుషుల ఆత్మీయ సమ్మేళనానికి మట్టిని సేకరిస్తున్న ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** భూమి పుత్రుల ఆకలి కేక మట్టి మనుషుల మనోగతం అనే ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా తన బృంధం సభ్యులతో సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ మట్టి సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ ఈ నెల 4వ తారీఖున ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ బృంధం సభ్యులు, రైతు నాయకులు బిల్లిపురం మాధవరెడ్డి, వావ్యాల్ గోడ్కే, అశోక్ పాటిల్, పాపన్న, విష్ణువర్ధన్, ఓంకార్, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి


బిఎల్ఓలకు సమాగ్రిని అందచేసిన దృశ్యం

**కంది, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు కోసం ధరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ విజయలక్ష్మి సూచించారు. ఈ నెల 2, 3వ తారీఖులలో మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హుల నుంచి ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని, అర్హులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు కోసం ఫారం 6ను, ఓటరుకార్డులో మార్పుల కొరకు ఫారం 8ని పూర్తి చేసి బిఎల్ఓలకు అందచేయాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, ఆర్ఐ సంతోష్‌కుమార్, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి


ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

**మునిపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఈ నెల 2, 3వ తారీఖులలో మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో కొత్తగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు తమ వంతు కృషి చేయాలని మండల తహసీల్దార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మునిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ, సూపర్‌వైజర్లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ కొత్త ఓటు హక్కు నమోదు కోసం ఫారం 6, ఉన్న ఓటురు లిస్టులో మార్పులు, చేర్పుల కొరకు ఫారం 8ని పూర్తి చేసి పోలింగ్ కేంద్రంలో అందచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్నే పునరుద్దరించాలి

**చేర్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలిగిస్తున్నందున ఈ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీచర్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మండలంలోని 50 పాఠశాలల్లోని 205 మంది ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంఘం డిమాండ్‌ను ప్రభుత్వానికి సమాచారం అందించవలసిందిగా స్థానిక తాహశీల్దారుకు మెమోరాండం అందజేశారు. జంగా శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, నరసింహారెడ్డి, పిఆర్టియు సభ్యులు మాధవరెడ్డి, హిమలత, అరుణ సుజాత , ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దారుకు మెమోరాండంను అందిస్తున్న ఉపాధ్యాయులు


జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు పిఆర్‌టియు పోరాటం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు పిఆర్‌టియు పోరాటం చేస్తుందని అ సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, మల్లు గారి ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాల వ్యాప్తంగా ఉపాధ్యాయులంతా నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించి మధ్యాహ్నం నిరసనలు తెలియజేసి తహశీల్దార్ కార్యాలయాల్లో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిధర్‌శర్మ, ఇంద్రసేనారెడ్డిల అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో నిరసనలు తెలియజేసినట్లు తెలిపారు. నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే పిఆర్‌టియు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు లక్కిరెడ్డి విజయ, ముత్యాల సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రడెడ్డి, నీరుడి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తుల బాపురెడ్డి, నారెడ్డి రామకృష్ణరెడ్డి, బొల్లం రాజశేఖర్, సిద్ది వెంకటేష్, నాగయ్యగారి కిషన్‌రెడ్డి, కూరెల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర పార్ధసారథి, ఎర్రవెల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తారీఖున పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూన్నామని తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాయలంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ స్యులు బస్వరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీపాల్, రమేష్, నాయకులు దయాకర్, శివాజీ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### పెన్షన్ ఉద్యోగి హక్కు-బిక్ష కాదు

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1 ఉద్యోగులకు చీకటి దినమని జిల్లా పరిషత్ భూంపల్లి ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ భూపాల్ అధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగి హక్కు-బిక్ష కాదన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయు లు దయాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్, రవిశేఖర్, ప్రకాష్, పద్మావతి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## డిడిఎస్ బల్వాడి భూములు అమ్మే హక్కు ఎవరిచ్చారు

### -డిడిఎస్ వ్యవస్థాపకులు కెఎస్ వేణు గోపాల్


మహిళలతో సమావేశం అయిన డిడిఎస్ వ్యవస్థాపక డైరెక్టర్ కెఎస్ వేణుగోపాల్

**జహీరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** డక్కన్ డెవలప్‌మెంట్ (డిడిఎస్) ఆధ్వర్యంలో పేద మహిళలు ఆర్థికంగా అభివృద్ది చెందాలి అన్న ఉద్దేశంతో బల్వాడి కోసం భూములను దాతల సహకారంతో తీసుకున్నారని డిడిఎస్ వ్యవస్థాపక డైరెక్టర్ కెఎస్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం డిడిఎస్ మహిళలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వేణుగోపాల్ మాట్లాడుతూ బల్వాడి భూములను మహిళ సంఘాల బాధ్యులకు తెలియకుండా భూములను అమ్మి డిడిఎస్ డైరెక్టర్ స్వర్గీయ సతీష్ ఆరోగ్యం కోసం 1 కోటి రూపాయలను ఖర్చు చేసినట్లు లెక్కలు చూపడం ఎంత వరకు సమంజసమని ఆయన విచారం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాలు ముగిసినా ఇంత వరకు ఒక్క జనరల్ బాడి సమావేశం కూడా నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పేదల భూములను అమ్మిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. డిడిఎస్ డబ్బులు మహిళా సంఘాలకే చెందాల్సి ఉంటుందని, అలా కాకుండా సంస్థ ఖాతాల్లోకి ఎలా మార్చుతారని ప్రశ్నించారు. సమావేశంలో 15 గ్రామాలకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన ఏటిగడ్డ సంఘం నాయకులు

**సదాశివపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసన సభ నుంచి రానున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధినేత, సిఎం కేసిఆర్ అవకాశాన్ని కల్పించడాన్ని మండలంలోని ఏటిగడ్డ సంఘం గ్రామ బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని చింత ప్రభాకర్ కార్యాలంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు శంభు ప్రసాద్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపరు. ఈ సందర్బంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామం నుంచి సింగూరు ప్రాజెక్టు వరకు వరకు మంజూరైన బిటి రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, ఆత్మకూర్ ఎంపిటిసి సభ్యులు సత్యనారాయణ యాదవ్, సుదీర్‌రెడ్డి, బొబ్బిలిగామ ఎంపిటిసి సభ్యులు సంతోష్‌గౌడ్, మాజీ సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మొగులయ్య, గోపాల్, గంగారం వీరన్న, శ్రావణ్‌కుమార్, రహీం, గాండ్ల కర్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పదు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. వ్యవసాయశాఖలో పని చేసిన సులోచన శుక్రవారం పదవి విరమణ చేయడంతో జిల్లా కేంద్రంలోని ఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. పదవి విరమణ జీవితానికి ముగింపు కాదని పదవి విరమణ తర్వాత శేష జీవితం కుటుంబీకులో సంతోషంగా గడపలన్నారు. ఉద్యోగంలో ఉన్న సమ యంలో చేసిన సేవలే పదవి విరమణ తర్వాత తోటి ఉద్యోగులకు గుర్తుంటాయన్నారు. టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం వ్యవసాయశాఖ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పదవి విరమణ చేసిన సులోచనను శాలువాలు, మెమొంటోలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.తిప్పర్తి భాస్కర్ పాల్గొన్నారు.

## పద్మశాలీల సత్తాను చాటుదాం : సతీష్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పద్మశాలీల సమాజ సంక్షేమం, అభివృద్ధి రాజ్యాధికారంలో వాటా సాధనే లక్ష్యంగా ఈనెల 3న హైదారాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టిన పద్మశాలి శంఖారావ ం విజయవంతం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయం అవరణలో పద్మశాలి శంఖారావం విజయవంతం చేయాలని ముద్రించిన గోడ పత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో ఉన్న 45 లక్షల పద్మశాలీల జనాభాను దృష్టిలో పెట్టుకొని 10 ఎమ్మెల్యే, 4 ఎంపి స్థానాలకు టికెట్లు కేటాయించాలన్నారు.

## యువకుడి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరికి చెప్పా పెట్టకుండా యువకుడు ఇంట్లో నుంచి వెళ్లిపోయి అదృశ్యమైన సంఘ టనకు సంబంధించి రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కంది మండలంలోని బేగంపేట తండాకు చెందిన పుట్టుకతో మూగ యువకుడు పాల్తోత్ సిద్దు (15) ఐలాపురం లోని తన పెద్దమ్మ వద్దకు వెళుతున్నట్లు ఆగస్టు 28వ తారీఖున స్నేహితుడి ద్వార ఇంటికి కబురు పంపి గుర్తు తెలియని వాహనంలో పటాన్‌చెరు వైపు వెళ్లిపోయాడన్నారు. పాల్తోత్ సిద్దు గురించి బంధువులు, స్నేహితుల వద్ద ఆచూకి కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో శుక్రవారం పోలీసు ఠాణాలో ఫిర్యాద చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ వివరించారు.


బోనాల పండగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేశ్

## బోనాల ఏర్పాట్లను పరిశీలించిన కార్పోరేటర్

### అధికారులకు సూచనలు చేసిన పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తారీఖు (ఆదివారం) 5 గుళ్ళ పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించే శ్రావణ మాసం బోనాల పండగను పురష్కరించుకుని కొనసాగుతున్న ఏర్పాట్లను శుక్రవారం రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. జాతీయ రహదారి పక్కలో సంగీత సినిమా థియేటర్, బస్తా ధవఖాన పక్కన గల పోచమ్మ తల్లి దేవాలయం ఆవరణలో కొనసాగుతున్న పనులు కార్పోరేటర్ పుష్పనగేష్ శానిటేషన్ విద్యుత్, ఎంతమాలజి, ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. గత ఏడాది నిర్వహించిన ఉత్సవాలకు బిన్నంగా విద్యుల్ లైట్ల ఏర్పాటు, దోమలు రాకుండా ఈగలు వాలకకుండా శానిటేషన్ పనులను చేసుకోవాలని కార్పోరేటర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బేకు యాదయ్య, బుల్లా అశోక్, సజ్జా మాదమంమచ బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, ముత్తన్న వీరయ్య, బంటు నర్సింహా, బేగరి బాలరాజు, బేగరి నర్సింహా, గడ్డం మల్లేష్, గడ్డం నరేష్, గంగు నాగరాజు, ఎర్ర దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనులు నిర్వహిస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. యాదవ సంఘం భవన నిర్మాణానికి 30 లక్షలు, కురుమ సంఘం ఆధ్వర్యంలో 30లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీరప్ప గుడి నిర్మాణానికి, విద్యుత్ నగర్‌లో చర్చి అభ్యున్నతికి 5 లక్షలను జీవిఆర్ ఎంట ర్ప్రైజెస్ తరఫున ఎమ్మెల్యే విరాళాన్ని అందించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. 90లక్షల రూపాయలతో నిర్మించిన హుడా పార్కు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మహిపా ల్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం రాత్రికి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... పట్టణ శివారులోని పోతిరెడ్డిపల్లి మంజీరా హాస్పిటల్ సమీపంలో తిరఉమల ఎన్‌క్లేవ్ శివ బ్యాంకెట్ హాల్ వెనుకాల గుర్తు తెలియని మగ వ్యక్తి (35-40 వయసు) చనిపోయి ఉన్నట్లు గుర్తించామన్నారు. మృతుడు ఎరుపు రంగు ఫుల్ షర్టు, జీన్స్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడన్నాడు. చామన చాయ ముఖం గల రంగు కోల ముఖం కలదన్నారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్ఐ వివరించారు.

## బాధితులకు ఫోన్లు అందజేసిన ఎస్ఐ

**ఝరాసంగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులకు సియర్ పోర్టల్ ద్వార ఫోన్‌లను ట్రేస్ చేసి బాదితులకు శుక్రవారం ఫోన్‌లు అందచేసిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని పోలీసు ఠాణాలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన బోయిని రాజు, ఆంధ్ర ప్రాంతానికి చెందిన మాల్యాద్రిలు ఇటీవల ఫోన్లు పోగొట్టుకున్నారన్నారు. పోర్టల్ ద్వార ఫోన్‌లను ట్రేస్ చేసి బాధితులకు శుక్రవారం బాధితులకు అందచేసినట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మెన్


సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య

**జోగిపేట, సెప్టెంబర్1,ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటి పరిధిలోని పదవ వార్డులో జరుగుతున్న సిసిరోడ్డు, డ్రైనేజీ పనులు ఛైర్మెన్ గూడెం మల్లయ్య, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్‌కుమార్‌లు పరిశీలించారు. శుక్రవారంనాడు వారు ఈ వార్డులో పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలకు అనుగణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎవరికి ఇబ్బందులులేకుండా పనులు చేయాలన్నారు. అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ కృషితో ప్రతి వార్డులో అభివృద్ధి పనుల వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారివెంబడి బిఆర్ఎస్ నాయకులు కుసంగి శ్రీహరి, ఎర్రగొల్ల మహేష్, నాయికోటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి 11 మేకలు బలి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** విద్యుద్ఘాతానికి 11 మేకలు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని డప్పూర్ గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మేత్రి నర్సింలు, ముంగి శంకర్‌లకు చెందిన మేకలు మేత కోసం గ్రామ శివారులోకి వెళుతున్న క్రమంంలో మేకలకు విద్యుత్ షాక్ తగలడంతో 11 మేకలు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాయి. నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు నర్సింలు, ముంగి శంకర్‌లు వినతి చేస్తున్నారు.


మృతి చెందిన మేకలు